

# మనమందరం గజదొంగలం

అవసరాల రామకృష్ణారావు

"అమ్మలూ! ఏమేవ్ చిన్నమ్మలూ!!"

పట్టబోయే కునుకులోంచి కొట్టినట్టు లేచి కూచుంది తాయారు. ఆప్యాయమైన ఆ పిలుపుకి ఆమె గుండె దడదడలాడింది. ఏ నాలుగింటికో తెల్లారుఝామున లేస్తే మళ్ళీ రాత్రి పదకొండు గంటలదాకా ఆమెకి క్షణం తీరిక ఉండదు. అలాంటిది ఎప్పుడూ లేంది ఆ రోజు మధ్యాన్నం అత్తగారూ మావగారూ పక్క వీధిలో భాగవతం చెప్పించడం మొదలెట్టేరుట, వెళ్లేరు.

శ్రీవారు మేటపీకి దయచేశారు. పిల్లలు అప్పుడే అన్నాలు తిని మళ్ళీ స్కూలికి వెళ్ళిపోయారు. మీనాక్షి పొమ్మనుదురై పలకరించే వేళకిగాని తిరిగి రారు. బట్టలు ఆరెయ్యడం అయిపోయింది. కూర తరుగుదామా అంటే రాత్రికి ఏం వండదమో అత్తగారు పురమాయించి వెళ్ళలేదు మరి. ఊరికే కూర్చోడం అల వాటు లేని తాయారుకి పోనీ బియ్యమైనా బాగుచేసుకుందామా అనిపించింది. ఇలా నాలుగు రాళ్ళు ఏరిందో లేదో ఇంట్లో చడీ చప్పుడూ లేక కాబోలు. ఎక్కణ్ణుంచి వచ్చి పడ్డాయో పెట్లు పెట్లు కువికిపాట్లు.... 'తలుపు తీస్తావా, ఇక్కణ్ణుంచి ఇలాగే వెళ్ళిపోమన్నావా చిన్నమ్మలూ!' ఒళ్ళంతా పులకరింపజేస్తున్న ఆ పలకరింపు ఎవరిదా అని చూస్తూ తాయారు లేచి నిలబడింది. కదలిక అంటూ ఏనాడో మరచిపోయినా కడగంటా ఎండిపోని కాసారంలా తయా రయింది తన మనసు. అందులోకి మళ్ళీ ఎవరో రాయి విసిరేరు. తన ఆత్మీయులు, తన పుట్టింటివారు మాత్రమే పిలిచే, సూటిగా గుండెలకు తాకే పిలుపు అది. అయిపోయిందనుకున్న జీవనమాధుర్యాన్ని అలలు అలలుగా మళ్ళీ లేపేందుకు ఎవరు, ఎవరొచ్చారు?

ఆ పిలిచినావిడ కిటికిటాల తలుపు లోంచి స్పష్టంగా కనిపిస్తూనే ఉంది. ఎవరో పెద్దావిడ. వెలిసిపోయిన పట్టు చీరా, నెరిసిపోయిన జుట్టు ముడి. పీటి మాటకేం, ఆ ముఖ కవళికలు పరిశీలించి చూస్తే ఎంతాలోచించినా ఎవరో జ్ఞాపకం రాలేదు తాయారుకి. ఎవరైతేనేం, తనకి కావలసిన మనిషి! పీది తలుపు తీసి, ముసిలావిడ చేతిలో జిప్‌బేగ్ అందుకుంది. 'రండి....లోపలికొచ్చి కూచోండి.'

'ఊహూఁ, నేను అనుకున్నంతా అయిం దన్నమాట. కాటికి కాళ్ళు జాపుకు కూర్చున్నదాన్ని, కాస్త మబ్బులేస్తే కళ్ళు కనపడవు. అలాంటిది నేనే గుర్తుపట్టేను గాని ఇంకా వయస్సులో ఉన్నదానివి నువ్వే ఆనవాలు కట్టలేకపోయావన్న మాట....ఈ కాలపు మనుషులు ఏం మను షుల్రా! అయితే నేనెవరో నీకింకా నిజంగా బోధపడనే లేదటే చిన్నమ్మలూ!'

ముసిలావిడ ప్రశ్నకి తాయారు అడ్డంగా తలాడిస్తూ జవాబిచ్చింది.

'పోనీ నీకు మా రుక్మిణమ్మ తక్కి గుర్తుందా?'

లేకేం, తాయారు తల్లికి పినతల్లి కూతురు ఆవిడ. ఆ మాటే చెప్పింది.

'ఆ రుక్మిణమ్మకి స్వయంగా పిన్నత్త గార్ని....పోనీ ఇంకోలా చెబితే త్వరగా తెలుస్తుందేమో మీ సీతారాం మావయ్యా రెండో బావమరిది లేడూ....అతనికి....

తాయారుకి ముసిలావిడ ఎలా బంధువో తెలుసుకోవాలని ఏంలేదు. పుట్టింటివారికీ తనకీ ఏనాడో బంధుత్వాలు పుటుక్కున తెగిపోయాయి. నా అన్న మనిషి

ఇన్నాళ్ళకి మళ్ళీ తన గడప తొక్కింది. ఏదో ఒకటి అనకుండా పనికట్టుకుని ఎందుకొచ్చి పలకరిస్తారు మనుషులు.... ఎవరైతేనేం తన పుట్టింటి తరఫు మనిషి. 'నీకు మూడేళ్ళున్నప్పుడు మీ అమ్మ నిన్ను తీసుకుని రామతీర్థాలు వచ్చింది. అప్పుడు మేం అక్కడే ఉండేవాళ్ళం. వస్తూనే మీ అమ్మ బయట చేరింది. ఆ మూడురోజులూ నువ్వు నా పక్కలోనే పడుకున్నావు. అమ్మమ్మా అమ్మమ్మా అని నన్ను క్షణం ఒదుల్తేనా? అంతా మరచిపోయి ఉంటావు. ఎప్పటి మాట! మళ్ళీ నీ పెళ్ళికి కాబోలు వద్దామని అంతా సిద్ధం చేసుకున్నాం. తెల్లారు ఝామున బయల్దేరుదామనుకుంటే ముందు రోజు రాత్రి మా తాతగారికి నూట నాలుగూ. ఇంకేం వస్తాం చెప్పు? అన్నట్టు సుబ్బలక్ష్మి పెళ్ళికి నువ్వు రాలేదేమె అమ్మలూ?'

ఆ మాటకి జవాబు చెప్పలేక వచ్చిన మనిషికి ఏదైనా కలిపి తెద్దామన్నట్టు వంటింటి వైపు మొహం తిప్పుకుని ఇవతలికి వచ్చేసింది తాయారు. సుబ్బలక్ష్మి తనకి మరీ దగ్గిరది కాకపోవచ్చు. కాని ఆమె పెళ్ళి జరుగుతున్న సాలూరుకీ తన ఊరికీ రూపాయి పావలా బస్సు టిక్కెట్టే దూరం. అవుగాక పెళ్ళికి తామందరం బయల్దేరుతున్నామనీ, లగ్గం వేళకైనా రమ్మనీ, అమ్మ మరీ మరీ కబురుచేసింది. ఈవిధంగానైనా తన వాళ్ళనందర్నీ ఓసారి కళ్ళతో అయినా చూసుకోవచ్చునని సరదా పడింది తాయారు. ఆ కారణంచేతే, అదెంత మాత్రం వల్లకాదని కొట్టిపారేశారు అత్తారింటి తరఫువారు. ఇదే ఎనిమిదేళ్ళ క్రితం అయితే రెండ్రోజులు భోజనం మానేసి ఏడుస్తూ కూర్చునేది తాయారు. మనసు చేసే మారాముని మాత్రం అప్పుడప్పుడు అరికట్టలేక పోతోందిగాని గృహ నిర్వహణలో మునిగిపోయి కన్నీళ్ళు పైకి కనబడకుండా లోలోనే ఖైదుచేయడం ఎప్పుడో నేర్చుకుంది తాయారు. అందుకే ఎంత ఉన్న వాళ్ళయినా వంటమనిషిని పెట్టుకోలేను.

'అయితే సుబ్బలక్ష్మి పెళ్ళి చూసుకుని మీరిలా వస్తున్నారన్న మాట.'

'ఊఁ. మరే నువ్వింత దగ్గర్లో ఉన్నావని మీ అమ్మ చెప్పగానే మరి నాకుండబట్టింది కాదు సుమా!''

---

'దొంగ' అని అనగలుగుతున్నాము కానీ, అర్థం తెలిసిన వాళ్ళెంత మందివున్నారు మనలో? అవుసరాన్ని బట్టి దొంగతనం చేసే వ్యక్తికంటే నిలువు దోపిడీ చేసే మనుషుల్ని ఏమనాలి?

---

'మిమ్మల్ని చూస్తూ మీ మాటలు వింటూంటే మా వాళ్ళందర్నీ మళ్ళా కలుసుకున్నట్టే ఉంది అమ్మమ్మగారూ! ఇదండి. కాఫీ తీసుకోండి.'

'వద్దు చిన్నమ్మలూ.... మరోలా అనుకోకు. మా సుందరరాముడికి నెలలు నిండేయి. ఇది అయిదో కానుపు. ఇదివరకు నలుగురూ ఆడపిల్లలే. 'ఈసారైనా కుల దీపకుణ్ని యియ్యి తండ్రీ, నీ పేరు పెట్టుకుంటాం' అని ఆ వెంకన్న పేర ఉగ్ర శనివారాలు చేస్తున్నాను. కాఫీ, అన్నం, రొట్టె ఇలాంటి వేపీ ముట్టుకోను. కాఫీ చల్లారి పోతుంది, నువ్వు తాగెయ్యి అమ్మా....'

ముసలావిడ భోజనం పేరెత్తగానే తయారుకి దైవికంగా ఎంత ఆపద తప్పిందో జ్ఞాపకం వచ్చి గుండె గతుక్కుమంది. ఎప్పట్నుంచో రాకపోకలు లేవనే మాట అటుంచి ఆరునెలలపై బొత్తిగా తన పుట్టింటి వారికి పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. అన్నీ ముందు ఏర్పాటు చేసుకున్నట్టు ఈవిడగారు శనివారం, అందులో ఇంట్లో ఎవరూ లేనివేళా రావడం ఎంత అదృష్టం!! అయినా ఊరుకోలేక అంది:

'మీరిలా అంటే నేనేం చెప్పను అమ్మమ్మగారూ! ఈ వీధి చివర మంచి అరటిపళ్ళు దొరుకుతాయి. తెస్తాను. పోనీ అవైనా తిని ఇన్ని మంచి నీళ్ళు తాగండి. పెద్దవారు అభిమాన పడి వచ్చారు.'

'బాగుందే. ఇంత దూరం వచ్చాక నిన్ను చూడకుండా వెళ్ళడానికి నా మనసు ఒప్పుద్దా? పళ్ళు కూడా నిషిద్ధమేగాని ముసిలి ముండని. ఉండలేను. వెళ్ళేటప్పుడు తిని మరీ వెడతానులే!'

'అదేమిటి, అప్పుడే వెళ్ళిపోతారా?'

'లేదే అమ్మలూ, నాకూ ఉండాలనే ఉందిగాని అయిదింటికి అక్కడ ఉంటానని చెప్పి మరీ వచ్చాను. రాత్రిరైలు అందుకోవాలి మళ్ళీ.... మన వాళ్ళతో కలిసి వెళిపోతే సుళువుగాని మళ్ళీ నేనొక్కర్తెనీ అంతదూరం రైలు ప్రయాణం చెయ్యగలనా? ఇప్పుడు మూడున్నరకి ఏదో బస్సు ఉందిట కదూ!'

తాయారు గోడ గడియారం చూసింది. మూడు దగ్గిర నాలుగులోగా ఎలాగా తన అత్తమామలు వచ్చేస్తారు. ఈ లోగా ఈవిడగారు వెళ్ళిపోవడమే నయం.

ముసలావిడ పెరట్లోకి వెళ్ళి వచ్చి, చేడెడు నీళ్ళు తోడుకుని మొహం కడుక్కుని, కడుపు పట్టినన్ని మంచి నీళ్ళు తాగేసింది. ఈ లోగా ఆవిడకి అరటిపళ్ళు తెప్పిద్దామని తాయారు డబ్బులకోసం తెగ వెతికింది, మొగుడి కోటుజేబులో ఎప్పుడూ చిల్లర ఉంటుంది, ఆ కోటే లేదుగాని! అత్తగారి గదిలో డ్రాయర్లో కొంతయినా దొరక్కపోదు, ఆ గదికే ఆవిడ తాళం వేసిందిగాని. ఇంటికొచ్చిన తనవాళ్ళ మనిషికి చేతిలో ఓ పండయినా పెట్టి పంపని తనదుస్థితికీ అస్వతంత్రతకీ తలకొట్టేసినట్టయింది తాయారుకి.




"ఎంతసేపూ నాగురించేగాని నీ మాటే అడగలేదు. నీ మొగుడికి ఆ మధ్య మలేరియా వచ్చిందనుకున్నారు. ఇప్పుడు కులాసాయేనా? మీ మామగారికి కంటి చూపూ వినికిడీ బాగున్నాయా? మీ అత్తగారు నిన్ను సరిగ్గా చూసుకుంటుంది కదూ? అవునూ, మీ పిన్నత్తగారి అమ్మాయికిప్పట్లో పెళ్ళిచెయ్యరా యేం? అన్నట్లు మీ ఆయన....' అడ్డూఆపులేని ముసలావిడ మాటలకి అవునూకాదూ అని ఏదో యాంత్రికంగా జవాబు చెబుతోందేగాని - ముసలావిడ ద్వారా తనకి తెలియవలసిన భోగట్టాలు చాలా ఉన్నాయి మరి.

'కేటరేక్ ఆపరేషన్ అయ్యాక నాన్న ఎడం కన్ను సరిగ్గా కనబడుతోందా? మునపట్లా కొన్ని గంటలయినా పేపరు చదువుకోగలుగుతున్నారా? రెండో వదిన కొంచెమైనా మారి ఒక్కపూటయినా ఇంట్లో పనులు చక్కబెడుతుందా? అన్నట్లు అమ్మ కీళ్ళ నొప్పులు సర్దుకున్నాయా? బుచ్చెన్నయ్య ఇంటర్వ్యూ ఏమయింది? పెద్ద చెల్లికి పురుడొచ్చే ఉండాలే ఈపాటికి? ఏం పిల్ల? ఎవరి పోలిక? చిన్నచెల్లిని అక్కా వాళ్లు వచ్చి చూసుకున్నారు. నచ్చిందో లేదా రాశారా? మా యింట్లో దొడ్డి దగ్గరికి పున్నాగచెట్టు ఉండాలి. ఎప్పట్లా గుత్తుగుత్తుల పువ్వుల పూస్తోందా? మా వీధి చివర సుబ్బారావు గారింట్లో నెమలిని పెంచేవారు. ఇంకా ఉందా? మా వూళ్ళో నేనున్నప్పుడు రెండు సినిమా హాల్సు ఉండేవి. ఇపుడెన్నున్నాయట? మా ఊరికవతల....'

ఇలా వెళ్ళిపోయింది ప్రశ్నల పరంపర. ముసలావిడ కొన్నిటికే జవాబులు చెప్పింది

'ఏ నాడయింది చిన్నమ్మలూ నేనా ప్రాంతాలకు వెళ్ళి? ఏదో ఆయన వాళ్ళం కనుక పెళ్ళిలో కలిసినా ఉన్న కాసేపూ ఓ చోట కూచున్నాం. మీ అమ్మ ప్రాణం పెట్టిందనుకో... ఏమిటో అప్పటి అభిమానాలే వేరు!'

తాయారుని ఉన్నట్టుండి ఓ అనుమానం కలవర పెట్టింది. తన యీ అత్తింటి కోత మాటవరుసకయినా అమ్మ చెప్పలేదా? మళ్ళీ అంతలోనే జవాబు చెప్పుకుంది. అమ్మ నిండుకుండలాంటి మనిషి. ఎందుకు చెప్తుంది? తను కూడా ఫలానావారి అమ్మాయి అనిపించుకోవాలి. అందుకనే పైకి తేలకూడదు ఇన్నాళ్ళకి తన కష్ట సుఖాలు చెప్పుకునే మనిషి ఒకర్తి దొరికినా, ఆ కారణంచేతే. ఏ చికాకులూ లేనట్టే తప్పించుకుని జవాబులు చెప్పింది. తను. అడిగాక యీ ముసలావిడ మళ్ళీ అమ్మని కలుసుకుంటోంది. తన పరిస్థితి బొత్తిగా హీనమై పోతోందని తెలుసుకుంటే ఆ తల్లి ఎంత తల్లడిల్లిపోతోందో! ఆవిడకి ఉన్న బాధలు చాలకనా? 'మీ వాళ్ళందర్నీ చూసి, నాలుగు రోజులు సరదాగా గడిపి మరీ వెళ్ళాలనుకుంటిగాని ఇప్పుడు కుదరదే అమ్మలూ! మళ్ళీ ఎప్పుడేనా వస్తాను. నీ పిల్లలు బళ్ళోకి వెళ్ళారని కదూ చెప్పేవ్? అప్పుడే అంత పెద్ద వాళ్ళయ్యారంటే గుండకక్కగట్టదు! ఇదిగో ఇలా మీ అమ్మమ్మ వచ్చిందని చెప్పి ఇద్దరి చేతిలో నా పేరుగా చెరో రెండ్రూపాయిలూ పెట్టు''

తాయారు వద్దంటున్నా వినకుండా ముసిలావిడ నాలుగు రూపాయి కాగితాలు ఆమె చేతిలో పెట్టింది. వంచీ పట్టుకు లేచి నిలబడింది 'వేళ అవుతున్నట్టుంది. ఇంక నే వెడతానే చిన్నమ్మలూ.... ఈ వీధి చివరే రిక్షాలు ఉన్నాయి. ఎక్కి బస్ స్టాండ్ కి పోతాలే' డబ్బు చేతిలో పడగానే లేని ధైర్యం వచ్చింది.

'బాగుంది అమ్మమ్మగారూ! ఇలా వచ్చి అలా వెళ్ళిపోయారంటే మా ఆయనకీ అత్తగారికీ నేనేమని జవాబు చెప్పను ఉండమంటే ఉండరు గదా! పోనీ ఏదైనా వేడివేడిగా చేసి పెడదాం అంటే వచ్చి మంచి నీళ్ళయినా ముట్టుకోనంటున్నారు. పెద్దవారు. మీకు నేనేం చెప్పను! ఒక్క పదినిమషాలు అలా ఆ పడక్కుర్చీమీద కూచోండి. ఇలా పెరట్లోంచి వెళ్ళి పక్కింటి పిల్లాణ్ణి కేకేసి, పళ్ళు తెప్పిస్తాను. తినకుండా వెడితే నా మీద ఒట్టే' తాయారు పెరటి తలుపు తీసుకుని రోడ్డెక్కింది. ఇదివరకు ఒక పావలా దొరుకుతే చాలు అనుకుంది. ఇప్పుడు నాలుగు రూపాయిలు చేతిలో పడింది. బాగుండదని అలా అందిగాని తనకి సాయంచేసే పక్కింటి కుర్రాడెవరు గనక! ఎండమండిపోతోంది. ఎక్కడా చీమ చిటుక్కుమనడం

లేదు. ఇంటా బయటా తనే నౌకరు. తన మాట కడుపున పుట్టిన పిల్లలే వినరు! అదృష్ట వశాత్తూ పెరటి రోడ్డున ఓ ఖాళీ రిక్షా కనబడితే దాన్లో ఎక్కి కూచుంది తాయారు. పెద్ద బజారుకు రానూ పోనూ రూపాయికి మాట్లాడింది. అక్కడ పళ్ళ దుకాణంలో ఒక ఏపిలూ రెండు మామిడి పళ్ళూ కొంది. రెండున్నర అయింది. ఇంకా అర్ధ రూపాయి మిగిలింది. ముసలావిణ్ణి బస్‌స్టాండ్‌కి చేర్చడానికి అర్ధ రూపాయి యిస్తానని రిక్షావాణ్ణి ఒప్పించి అరగంటలో పళ్ళతో ఇల్లు చేరింది తాయారు. ఈసారి వీధి గుమ్మాన వచ్చింది'

'అమ్మమ్మగారూ తలుపు తీయండి!'

తలుపు తీసే ఉండడం చూసి తాయారు గతుక్కుమంది. లోపలికి వెళ్ళి చూస్తే పడక్కుర్చీ మీద ముసలావిడగాని పక్కని సంచీగాని లేవు! రెండు నిమషాలు ఇల్లంతా వెతికి ఆవిడ ఎక్కడా కనబడక, ఏమయిందో అంతుపట్టక, రిక్షావాడికి ఏదో చెప్పి పంపేసి. పెరటి తలుపూ వీధి తలుపూ వేసి పడక్కుర్చీలో ఇలా కూలబడిందో లేదో ఏదో అనుమానం ఆమెని వేధించి లేచి నిలబడింది.

దూరంగా ఉంది గనుకా. ఆ ప్రాంతాల్లో పగటిను దొంగతనాలు మామూలే గదా.


## తప్పక తెలిసికోదగినది

యోగాసనాలతోగాని. ఏకాగ్రత (Concentration) తో గాని అసలు పనేలేదు. మీకున్న సాధారణ మనశ్శక్తితో ఇది చదివిన రోజునుండే అనేక రోగాలు ఆశ్చర్యంగా నివారించవచ్చు ఎలాంటి నెప్పయినా వెంటనే పోగొట్టవచ్చు. ఇంకా అనేక ఆశ్చర్యకరమైన పనులు చేయవచ్చు. ఎంతోమంది మెచ్చుకుంటున్నారు. ఇది మీ కెంతో ఉపయోగమైంది.

తెలుగులో ఇంగ్లీషులో దొరుకును.

పూర్తి కోర్సు పోస్టేజితో సహా రూ 10/-మాత్రం. V. P. P. లేదు.

WONDER LANDS' STATE BANKROAD, TENALI

K. S. Reddy. M. A.

A. P. INDIA (SOUTH)

ఇంట్లో ఉంది వీధివైపు కూచున్నా సరే. వంటింటికి తాళం వేసుకోవడం వాళ్ళకి మామూలు దానికి తాళం వేశానో లేదో అని పరిగెత్తి చూసింది తాయారు. కాఫీ కలిపి ఇవతలికొచ్చాక అలవాటు ప్రకారం తను వేసేసింది నయమే! లేకపోతేబండెడు వెండి సామాన్లు! బంగారు పు పూజా విగ్రహాలు! ఇక గాడ్రెజ్ అల్మారా, పటుబట్టల కావిడి పెట్టే మావగారి గదిలో ఉంటాయి అదృష్టవశాత్తూ ఆ రోజు అత్తగారు ఆ గదికి కూడా తాళం వేసింది. ఇక తాళం లేనిదీ అందుబడిలో ఉన్నదీ శ్రీవారి గది ఒక్కటే! తాయారు పరుగు పరుగున ఆ గది చేరింది. అంతే ఆమెకి నోట మాట రాలేదు! తనని నమ్మించినట్టే ఏ దూరపు బంధువునో అని చెప్పుకుని ముసిలావిడ సుబ్బులక్ష్మి పెళ్ళికి హాజరయి ఉంటుంది. అక్కడ తన వివరాలన్నీ నేర్పుగా సేకరించి ఉంటుంది. ఎవరూ లేనప్పుడూ ప్రవేశించి ఈ విధంగా కొంపముంచింది, ఎవరైతేనేం. మహాకానిమనిషి! టేబిల్ మీద ఉండవలసిన ట్రాన్సిస్టరు లేదు.

చెయిన్ తెగిపోయిందని ఆయన డ్రాయర్లో పడేసిన వాచీ లేదు.

వదులయిందని పై డ్రాయర్లో ఉంచిన అరతులం ఉంగరం లేదు.

లాల్చీకి ఉండవలసిన నాలుగు బంగారం గుండీలూ లేవు.


దానికి ఎప్పుడూ తగిలించి ఉండే పార్కరు పెన్నూ లేదు! ఇంకా ఏమేం ఉండాలో నెమ్మది మీద జ్ఞాపకం చేసుకుంటే క్రమంగా తెలియ వచ్చునేమోగాని తాయారుకి వెంటనే గుర్తుకు వచ్చిన పోయిన వస్తువుల లిస్టు అంతే. నిప్పులు కురుస్తున్న ఎండలో కాళ్ళకి జోడైనా లేకుండా అంత పొడుగు వీధిలో అటూ ఇటూ పరిగెత్తింది తాయారు. అడగడాని

కోల్డ్ ఎఫెక్ట్

మొదటివాడు: కాశ్మీరులో చలి చాలా ఎక్కువగా ఉంటుంది. క్రిందటిసారి నేను కాశ్మీరు వెళ్ళినప్పుడు సిగరెట్ కాల్చుదామంటే చలికి అవి వెలిగి చచ్చేవికావు'' అన్నాడు

రెండవవాడు: దానికేముంది. నేను వెళ్ళినప్పుడు, మేము మాట్లాడుకునే మాటలు మా నోట్లోంచి మంచు రూపంలో వచ్చేవి మా మాటలు తెలుసుకోవాలంటే, మేము మళ్ళీ ఆ మంచుని వెచ్చబెట్టి కరిగిన తరువాత ఆ మాటలు తెలుసుకొనే వాళ్ళం.

—రంకిరెడ్డి రాము, కాకినాడ-3.



క్కైనా పిట్ట పురుగులేదు. ఆ ముసిల్ది ఆ చుట్టు పక్కల లేదు. ఎవరైతేనేం, మా చలాకీ మనిషి!

ఆముసిలావిడ ఎదురుగుండా తాగుతేఏం బాగుంటుందని వదిలేసింది, ఆ బల్లారి పోయి మీగడ కట్టిన కాఫీ తాయారు ఎప్పుడో పారబోసేసింది. తలనొప్పి బుర్ర బద్దలై పోతోంది. ఎండలో రెండు సార్లు తిరిగి వచ్చిందేమో కమీసం మొహం కడుక్కుని ఇన్ని మంచినీళ్ళు తాగితేగాని ఆమె ప్రాణం నిలబడేటట్టు లేదు. అయినా తాయారు ఆ పడక్కుర్చీలోంచి కదల్లేదు. పైన ఫేన్ మాత్రం ఫుల్ స్పీడ్‌లో పెట్టే పింది. తన బుర్రలో ఆలోచనలు అంత కంటె ఎక్కువ వేగంతో చిత్రంగాతిరుగు తున్నాయి. తన మొగుడి ఖరీదైన వస్తు వులు పోయాయనే చింతకంటె తనెలా సంజాయిషీ యిచ్చుకోవాలనే చింతేఆమెకి ఎక్కువై పోయింది. కుర్చీలో మేకుకి పట్టుకుని చీర చింపుకుంటే తన అశ్రద్ధకి మూడు రోజులు సాధించింది అత్తగారు. గాజు గ్లాసు చెయ్యిజారిపోతే వీపు చిట్లగొట్టేడు మొగుడు గారు. ఎంత లేదన్నా పోయిన సరుకు విలువ రెండు వేలు దాటు తుంది తనని బతకనిస్తారా వీళ్లు? 'వీధి గది తీసి ఉంది, అన్నీ పైన ఉన్నాయి.

జాగ్రత్త' అని హెచ్చరించి మరీ సినిమాకి వెళ్ళేదే తన పెనిమిటి—ఇంట్లో దొంగ వుంచి పైన రిక్షాలో తిరిగేనని చెబితే తన ప్రాణాలు దక్కేనా? అదృష్ట వశాత్తూ మంచి ఎండవేళ అయి.... ఎవరూ చూడ్డం జరగలేదు. ఇలా ఎవరో తన పుట్టింటి మనిషినని చెప్ప పుట్టి ముంచిందని చెప్పవలసిన అవసరం ఏముంది? వీధి తలుపు పొరపాటున వెయ్యడం మరచి పోయాననీ, నిద్ర పట్టేసిందనీ బొంకి సులువుగా నమ్మించవచ్చు. ఎలాగా తనకి శిక్ష తప్పదు గనక. వాళ్ళు హృదయంలేని వాళ్ళు గనక ఏం చెప్పినా తప్పులేదు. ఇంతకీ ఆవీధిలో దొంగతనాలు అరుదు గనకనా.... మొన్న మొన్న ఏమయిందని... ఆపక్క ఇంట్లోనే.

మళ్ళీ పదేళ్ళయి ఇంట్లో పనిచేస్తున్న మనిషి. పాక కాలి పోయిందనీ పంద రూపాయిలు అడ్వాన్సు ఇమ్మనీ కడుపూ కాళ్ళా పట్టుకు బతిమాలింది. వాళ్ళ ఇవ్వ లేదు. ఇంటావిడ తలంటు కుందామని దుద్దుల జత తీసి ఎక్కడో పెట్టిందిట. మరి కనపడలేదు పనిమనిషే తీసి ఉంటుందని తన్నించారు. పోలీసులకి అప్ప చెప్తామని బెదిరించారు పని మాని పించేశారు. పోయిన వస్తువు మాత్రం దొరకలేదు. ఇంకా పరిశోధిస్తున్నారు.

జ్ఞాపకం వచ్చిన పక్కింటి దొంగ తనం కథ-ఎందుచేతోగాని తాయారు మనసులో అనేక అనుబంధపు ప్రశ్నలన్నీ లేవదీసింది వారం రోజుల పాటు కన్నీళ్ళు పెట్టుకున్న తోటి ఆడమనిషి పిల్లాపాపల్తో చూరులేక అల్లలాడి పోతున్నామని చెప్పినా పక్కింటావిడ మనసు కరగలేదు. పోనీ చేతిలో సొమ్ము లేదా అంటే ఆ వారం లోనే నూట ఏభై పెట్టి కొత్తరకం 'కాలీ సింఫ్' చీర కొనుక్కుంది. పనిమనిషే దుద్దుల జత దొంగిలించి ఉంటుందని తాయారు నమ్మకం దొంగతనం ఎంత తప్పయినా పనిమనిషి దొరకకుండా ఉంటే ఎంతో బాగుణ్ణు అని తాయారు వెయ్యి

14కారెట్

ఎర్ర బంగారం

● (ఇది ప్రజల దగ్గర ఎంత వుంటే అంత గొప్ప.)

దేవుళ్ళకి మొక్కుకుంది. ఆ తీగెతో దొంకంతా కదిలింది. ఎంత అవసరం లేకపోతే, పాపం ముసిల్ది, ఎండవేళ, ఎన్నిటికి తెగించి, ఎంతో నేర్పు ప్రదర్శించి, ఇంత సాహసానికి వొడిగడుతుంది?-అనే ప్రశ్న ఆమెని విలదీసింది. అయితే అవసరం ఉన్నంత మాత్రాన అక్రమ మార్గాన సొమ్ము సంపాదించడం నేరం కదా? కాక పోవడమేం. తప్పకుండా నేరమే! కాని. అవసరం లేకపోయినా అక్రమ మార్గాన సొమ్ము సంపాదించడం అంతకంటె పెద్ద నేరం కాదా?

రెండు వేల పైచిలుకు సొమ్ము-తన భర్తది-క్రమంగా తన పిల్లలకి సంక్రమించేది-తన కళ్లెదురుగా చెయ్యి జారి పోతే తనకెందుకు సానుభూతి కలగలేదో తాయారుకి క్రమక్రమంగా అర్థమౌతూ వచ్చింది. అత్త మామలకి తన భర్త ఒక్కడే కొడుకు. శ్రీవారికి - పిత్రార్జితం రెండు ఇళ్ళు కాక-మువ్వై అయిదేళ్ళు రాకుండానే-నెలకి పదిహేను వందలు తెచ్చే ఉద్యోగం తనకొక ఆడపిల్లా మొగ పిల్లాడూను. రెండో పురిట్లోనే తనకి ఆపరేషన్ చేయించేశారు యింటి సరిచూపి కన్ను చెదరగొట్టుతున్నాడు గనకనే తన తండ్రి ఆఫీసులో లంచం తిని, ఆ పనివేలా కట్నంగా ఇచ్చి అల్లుణ్ణి కొనుక్కున్నాడు. నిజానికి ఆఫీసరు తినే లంచానికీ అబ్బాయి పుచ్చుకునే కట్నానికీ ఏం తేడా ఉంది? అసలు అక్రమ మార్గంలో ధనం సంపాదించగల వాళ్ళే పెద్ద ఎత్తున కట్నాలు పోసి భారీ ఎత్తున పెళ్ళిళ్ళు చెయ్యగలుగుతున్నారు. ఇంతకీ తన తండ్రి అమ్ముడు పడ్డాడెగాని కొనుక్కున్నది ఎవరని? పెళ్ళిళ్లు చెయ్యవలసిన మొగపిల్లలూ యింకా గంపెడు సంతానమున్నా ఉన్న పాటున తమ యావదాస్తీ నాన్న రాసి ఇచ్చినా అత్తమామల దాహం తీరదు.

దొంగ అనేవాడు రాత్రిపూట వచ్చి దోచుకుంటాడు. సొమ్ము పోయిన వాళు

22కారెట్

పచ్చ బంగారం

● (ఇది ప్రజల దగ్గర ఎంత ఎక్కువుంటే అంత ముప్పు.)

నెత్తీ నోరూ బాదుకుంటారు. దొరక్క పోతే ఒక్క ఏడుపు ఏడ్చి ఊరుకుంటారు. అల్లుడనే గజదొంగ బాధ ఒక్కరాత్రి దోపిడీతో, ఒక్క ఏడుపుతో తీసేది కాదు. నిద్ర ఒవలని సంఘం ముద్రవేసిముందుకు పంపే పెద్దలంతా హర్షించి అక్షింతలు వేసే పట్టపగటి పబ్లిక్ బడాచోరు అల్లుడు గారు. ఆ విధంగా పెళ్ళయిన దగ్గిర్నుంచీ నాన్న కష్టాలు ప్రారంభమయాయి.

'మాకు ఒక్కకొడుకు. ఏ ముద్దూ ముచ్చట్లూ తీరినా వాడివల్లనే' అన్నారు అత్తగారు. 'మీకు ఒక్క కూతురు. ఏ వ్యాపారం చేయించినా దాని ద్వారానే' అన్నంత తేలికగా.

ఇంత లక్షాధికారీ పాపం తన భర్త అంతకుముందు పెసనలుతోనే రాసుకునే వాడేమో తనవాళ్ళు పార్కరు పెన్నిస్తే గాని గతిలేకపోయింది. అంతకు పూర్వం మరి చొక్కా విప్పుకు తిరిగే వాడేమో ఒకళ్ళు బంగారు గుండీలు బహూకరిస్తే గాని దిక్కుతోచినట్టు లేదు. పాతికేళ్ళు వచ్చినా ఏనాడూ టైం చూసే అవసరం స్వయంగా కలగలేదు కాబోలు తన వాళ్ళ చేతిమీదుగా వాచీ దానం పడితేగాని అలక తీరలేదు. ఉంగరం అందుకుంటేగాని పెద్ద పండుగకు వెళ్ళలేదు. వెయ్యి రూపాయిల పైగా సంపాదిస్తున్నా తనకి తానుగా ట్రాన్సిస్టరు కొనుక్కోలేని దరిద్రుడాయన. ఇష్టమైతే వేడుకలు.... కాకపోతే ఏడుపులు ఏ పిల్లనిచ్చిన వాడయినా ఎన్నాళ్ళు ఈ విలువు దోపిడీ అంగీకరిస్తాడు? అదేమంటే విప్లవం... ఎదురిస్తే విద్రోహం. అందు కనే తన వాళ్ళకీ వీళ్ళకీ యిటీవల యింతటి విరోధం.

ఒక రకం దొంగాట ఉంది. దొంగ ఎవరైతే ముట్టుకుంటాడో వాళ్ళందరూ కూడా దొంగలై పోయి, మిగిలిన వాళ్ళని పట్టుకోడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. అందర్నీ దొంగలుగా మార్చిందే ఈ ఆట ఆగదు. అలా ఉంది నేటి సంఘం. దొంగల్ని ఎదిరించలేక, వాళ్ళకి దొరికి పోయిన తనలాంటి వాళ్ల కూడా దొంగలు కాక ఏమౌతారు?—అనుకుంది తాయారు. ఆమె గడియారం వైపు చూసింది. వాళ్లొచ్చే వేళయింది ఆమె తనువు ఏడుస్తోంది. మనసు నవ్వుతోంది.... ఆ చిత్ర పరిస్థితిలో ఆమెకాముసిలావిడ గుర్తు వచ్చింది.

పాపం ఆవిణ్ణి అనుకోడందేనికి? తన మొగుడు తన తండ్రి దగ్గిర ఏవేవి కొట్టే వాడో యించుమించు అవే కొట్టేసింది. ఎలాంటి దైతేనేం ఆ ముసిల్ది తన ఆత్మీయురాలు!